# ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాలు సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్, ఐటీడీఏ ద్వారానే భర్తీ చేయాలి

**ఏజెన్సీలో అంగన్వాడి**

**అక్రమ బదిలీలు, పదోన్నతులపై విచారణ చేపట్టాలి**

**బాధ్యులైన సిడిపిఓను విధులనుండి తొలిగించాలి**

**ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌కు ఆదివాసీ సమస్యలపై వినతిపత్రం**

**సమర్పించిన తుడుం దెబ్బ, ఏఎస్‌యూ. నాయకులు**



**ఏటూరునాగారం, జూలై 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఏటూరునాగారం ఐటీడీఏ అతిథి గృహంలో గురువారం జాతీయ తెలంగాణ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను తుడుం దెబ్బ, ఆదివాసీ విద్యార్థి సంఘం (ఏఎస్‌యూ) జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆదివాసీల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ జాతీయ ఉపాధ్యక్షుడు పొడెం బాబు, ఏఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి మాట్లాడుతూ, ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లోని 29 శాఖల్లో 155 రకాల ఉద్యోగాలను సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్, జీవో నెం.57 ప్రకారం ఐటీడీఏ ద్వారానే భర్తీ చేయాల్సి ఉన్నప్పటికీ అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల ఆదివాసీ నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోతోందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖల ద్వారా వెంటనే నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేసి, అవసరమైతే ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా చట్టం తీసుకురావాలని ఎస్టీ కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే, భారత రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసులపై అటవీ శాఖ అధికారులు దాడులు చేయడం, కేసులు నమోదు చేయడం వంటి ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. ఈ అంశంపై తెలంగాణ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసి ఆదివాసీల హక్కులను పరిరక్షించే చర్యలు చేపట్టాలని కోరారు. ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన గిరిజనుల విషయంలో కూడా రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన వారికి ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అక్రమ బదిలీలు, పదోన్నతులపై విచారణ కోరిన ఆదివాసి హక్కుల పోరాట సమితిప్రభుత్వం మౌనం వెనుక అంతర్యమేమిటని ఆదివాసి ప్రజా, దళిత సంఘాల నాయకుల ప్రశ్నములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లో అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్ల నియామకాలు, బదిలీలు, పదోన్నతుల వ్యవహారంపై ఆదివాసి హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షుడు పోడేం బాబు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పాప్కాపురం. మానస పల్లి లో నిభందనలు గాలికి వదిలేస్తూ ముడుపులు తీసుకుని అక్రమాల కు పాలుపడి అర్హులైన మహిళలకు ఆన్యాయం చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రాంతాల్లో అమలులో ఉన్న జి.ఓ.ఎంఎస్. నెం.183, తేదీ 27-07-1987 ప్రకారం స్థానిక ఆదివాసీలకే ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించాల్సి ఉండగా, ఇటీవల విడుదలైన అంగన్‌వాడీ టీచర్, వర్కర్ నియామకాల నోటిఫికేషన్‌లో ఆ వెసులుబాటు కల్పించలేదని ఆరోపించారు. అలాగే ఏటూరునాగారం, మంగపేట, తాడ్వాయి, గోవిందరావుపేట, వాజేడు మండలాల్లోని ఏజెన్సీ గ్రామాలకు నాన్-షెడ్యూల్ ప్రాంతాల నుంచి నిబంధనలకు విరుద్ధంగా బదిలీలు, పదోన్నతులు కల్పించారని పేర్కొన్నారు. ఈ బదిలీలు, పదోన్నతులను వెంటనే రద్దు చేసి, బాధ్యులపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యల వల్ల షెడ్యూల్ ప్రాంతాల్లో చదువుకున్న ఆదివాసీ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు దూరమవుతున్నాయని, ఇది వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో జిల్లా కలెక్టర్‌కు తప్పుడు సమాచారం అందించి తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపిస్తూ, ప్రభుత్వం ఇప్పటికీ స్పందించకుండా మౌనం పాటించడం వెనుక కారణం ఏమిటని ఆదివాసి ప్రజా సంఘాలు, దళిత సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. 5వ షెడ్యూల్ ప్రాంతాల్లో రాజ్యాంగ పరిరక్షణలు, జి.ఓ.183 నిబంధనలనుఅమలు చేయాలినీ ప్రభుత్వం ని డిమాండ్ చేశారు నిబంధనలకు విరుద్ధంగా అక్రమ బదిలీ మరియు పదోన్నతులు ఇవ్వడం జరిగింది. వాటిని వెంటనే రద్దు చేయాలినీ డిమాండ్ చేశారు. బాధ్యులపై సమగ్ర విచారణ చేసి విధుల నుండి తొలగించాలి అన్నారు. దీని వలన మా షెడ్యూల్ ప్రాంతములోనీ చదువుకున్న నిరుద్యోగ యువత వివిధ రకాల వ్యసనాలకు బానిసలు అయ్యి జీవితాలను నాశనం చేసుకునే అవకాశం ఉంది. మళ్ళీ నక్సలిజం వైపు అడుగులు వేసే ప్రమాదం ఉంది కావున తమరు మా 5వ షెడ్యూల్ ప్రాంత ఆదివాసీల యందు దయతలచి భారత రాజ్యాంగం లో పేర్కొనబడిన 5వ షెడ్యూల్ ప్రాంతములో జి ఓ ల ప్రకారం అంగన్వాడీ టీచర్ మరియు వర్కర్ ఉద్యోగ నియామకాలను స్థానిక ఆదివాసీల చేత భర్తీ చేయాలని కోరారు లేని పక్షం లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు దశల వారీగా చేపడతాంనీ అన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ పోరాట సమితి (తుడుం దెబ్బ) జాతీయ ఉపాధ్యక్షుడు పొడెం బాబు, ఆదివాసీ విద్యార్థి సంఘం (ఏఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి, జిల్లా అధ్యక్షుడు నలెబోయిన లక్ష్మణరావు, ఇతర తుడుం దెబ్బ, ఏఎస్‌యూ నాయకులు పాల్గొన్నారు.

# కాలనీవాసుల ఆవేదన...

**• మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం**



**పరకాల, జూలై 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పరకాల పట్టణంలోని 10వ వార్డులో ప్రభుత్వ ఆసుపత్రి వెనుక వైనాల వీధి ప్రాంతాశీ చెత్తాచెదారం, మురుగు నీటితో నిండిపోవడంతో పరిస్థితి దారుణంగా మారింది. ముఖ్యంగా గవర్న మెంట్ హాస్పిటల్ పక్కన ఉన్న వైనాలవాడ ప్రాంతంలో చెత్త కుప్పలు పేరుకుపోయి తీవ్ర అసౌకర్య పరిస్థితులు నెలకొన్నాయని స్థానికులు చెబుతున్నారు. రోడ్ల పక్కన, ఖాళీ ప్రదేశాల్లో చెత్త పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తూ పరిసర ప్రాంతాలను కలుషితం చేస్తోంది. చెత్త కుప్పలు పెరిగిపోవడంతో పందులు, కుక్కలు సంచరిస్తుండటం సాధారణమైందని స్థానికులు తెలిపారు. అంతేకాకుండా పాములు కూడా తిరుగుతుండటంతో కాలనీ వాసులు భయాందోళనలకు గురవుతున్నారు. చిన్నపిల్లలు బయటకు వెళ్లడానికే భయపడు తున్న పరిస్థితి నెలకొంది. ఈ సమస్యలపై స్థానికులు పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. చెత్తను తొలగించాలని, జనావాసాల మధ్య పశువుల పెంపకాన్ని నిలిపివేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ అధి కారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం: మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్, జూలై24(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరంలోని అన్ని డివిజన్‌లలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నగరపాలక సంస్థ ప్రాధాన్యతతో అభివృద్ధి పనులు చేపడుతోందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. ఈ క్రమంలో శుక్రవారం 25వ డివిజన్ సుభాష్‌నగర్‌లో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు, సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు. అనంతరం 12వ డివిజన్ రామచంద్రపూర్ కాలనీలో సీసీ రోడ్డు, తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరంలోని ప్రతి డివిజన్‌లో స్థానిక అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు నివారించేందుకు డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు, ప్రజల రాకపోకలకు అనువుగా నాణ్యమైన సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించేందుకు పైప్‌లైన్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించిన మేయర్, పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. నగర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమని, చేపట్టిన పనులను సంరక్షిస్తూ పరిశుభ్రతను పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, 25వ డివిజన్ కార్పొరేటర్ గంట శ్రీనివాస్, 12వ డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక కార్యాచరణ:

**- మేయర్ కొలగాని శ్రీనివాస్**

**ఆదేశాలతో విస్తృత ఏర్పాట్లు ప్రారంభం**



**కరీంనగర్,జూలై24(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరంలో రానున్న వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు నగరపాలక సంస్థ ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా శుక్రవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మేయర్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. నగరంలోని వినాయక మండపాలకు వెళ్లే ప్రధాన రహదారుల్లో గుంతలు పూడ్చడం, అవసరమైన చోట్ల రోడ్లకు ప్యాచ్‌వర్క్‌లు చేపట్టడం, పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, తాగునీటి సౌకర్యాలు కల్పించడం వంటి పనులను ఉత్సవాలకు ముందే పూర్తి చేయాలని ఆదేశించారు. వినాయక మండపాలకు అవసరమైన విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు టీజీఎన్‌పీడీసీఎల్ అధికారులతో చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. మండపాల విద్యుత్ బిల్లులను నగరపాలక సంస్థ నిధుల ద్వారా భరించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకుని నగరంలోని టవర్ సర్కిల్‌ను ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణలు, ఆకర్షణీయమైన అలంకరణలతో సుందరీకరించేందుకు చర్యలు చేపడుతున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను మేయర్ ఆదేశించారు. ఉత్సవాలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు మున్సిపల్ అధికారులు, టీజీఎన్‌పీడీసీఎల్, పారిశుధ్య విభాగం, ఇతర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి బాధ్యతలను కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన నిధులను మున్సిపల్ కార్పొరేషన్ నుంచి కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, "ప్రజల భాగస్వామ్యం, అన్ని శాఖల సమన్వయంతో ఈసారి వినాయక నవరాత్రి ఉత్సవాలను గతంలో కంటే మరింత వైభవంగా నిర్వహించేందుకు నగరపాలక సంస్థ కట్టుబడి ఉంది. నగరంలోని అన్ని వినాయక మండపాల నిర్వాహకుల సూచనలు, అవసరాలను పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు చేపడుతున్నాం. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తాం" అని తెలిపారు.

# నీట్ పేపర్ లీకేజ్, కాంగ్రెస్ నేతల అరెస్టులకు నిరసనగా హుస్సేనీపురలో కాంగ్రెస్ ఆందోళన

**కరీంనగర్ టౌన్ జూలై 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఏఐసీసీ పీసీసీ ఆదేశాల మేరకు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ వెల్లిచాలా రాజేందర్ రావు పిలుపుతో మరియు డిసిసి అర్బన్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ ఆదేశాల మేరకునీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంలో దోషులను వెంటనే శిక్షించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకుల అరెస్టులను ఖండిస్తూ శుక్రవారంకరీంనగర్ కార్పొరేషన్ లోని అన్ని డివిజన్లలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది అందులో భాగంగా కరీంనగర్ నగరంలోని 32వ డివిజన్ హుస్సేనీపురలో స్థానిక కాంగ్రెస్ 32వ డివిజన్ ప్రెసిడెంట్ఆధ్వర్యంలో 32వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.




# పిసిడబ్ల్యూ న్యూస్ కథనానికి భారీ స్పందన.









**- వృద్ధురాలని చూడకుండా చితకబాదిన కొడుకు, కోడలు అనే కథనానికి స్పందించిన తొర్రూరు ఎస్సై మహేందర్**

**తొర్రూరు ప్రతినిధి, జూలై 24(పిసిడబ్ల్యూ న్యూస్):** 6 నెలలుగా తొర్రూరు టీజీఎస్ ఆర్టీసీ బస్టాండ్ లో నివాసాన్ని ఏర్పాటు చేసుకున్న రాయపర్తి మండలం భూరాన్ పల్లి నాను తండా కు చెందిన బుచ్చమ్మకు తొర్రూర్ ఎస్సై మహేందర్ పి సి డబ్ల్యూ న్యూస్ లో వచ్చిన కథనానికి స్పందించి వృద్ధురాలికి బస్టాండ్ నుండి విముక్తి కలిగించారు. రాయపర్తి మండలానికి చెందిన వృద్ధురాలును రాయపర్తి ఎస్సై కి అన్ని వివరాలు తెలియపరిచారు. కుటుంబ సభ్యులకు ఫోన్ చేయగా ఆమె మాకు సంబంధం లేదన్నారు వారు తెలియపరిచారు. బస్టాండ్ లో ఒంటరిగా వదిలేయడం సరైనది కాదని పెద్ద ముప్పారం లోని అమ్మ ఒడి ఆశ్రమానికి వృద్ధురాలని ఆటో ద్వారా తరలించారు. టీజీఎస్ ఆర్టీసీ అధికారి ఎడిసి జాటోతు రమేష్ సహకారంతో వృద్ధురాలని అనాధాశ్రమానికి పంపించడమే సరైనదే అని నిర్ణయించి సరైన నిర్ణయం తీసుకున్నారని అందరూ ఎస్సై మహేందర్ ను అభినందించారు. పి సి డబ్ల్యూ లో వచ్చిన కథనానికి వెంటనే స్పందించిన తొర్రూర్ ఎస్ఐ మహేందర్ వృద్ధురాలు విషయంలో అన్ని వివరాలు తెలుసుకున్నారు

